


12

## ఇందిరా ఫెల్లోషిప్ బూత్ క్యాంప్‌ను ప్రారంభించిన వెన్నెల గద్దర్

వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న నిపుణులతో మహిళలకు అవగాహన తరగతులు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 10 మే 2025 | ■ 12 పేజీలు


- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
- పార్టీ పదవుల పందేరానికి రంగం సిద్ధం
- ముగిసిన జిల్లా స్థాయి సమావేశాలు
- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న నియోజకవర్గ స్థాయి సమావేశాలు..
- జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల నిర్మాణంపై పార్టీ అధిష్టానం ఫోకస్
- క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణానికి చర్యలు
- పాత కాపులకే పదవులంటూ సంకేతం
- ఆశల పల్లకిలో సీనియర్లు
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధత

# పార్టీ పటిష్టతకు ప్లాన్..!





■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే ఆమె తన మార్క్‌ను ప్రదర్శిస్తోంది. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటడం ద్వారా పార్టీకి తిరుగులేదన్న సంకేతాన్ని ఇచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన పార్టీ అధిష్ఠానం నియోజకవర్గాల వారీగా సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20లోపు అన్ని మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ పటిష్టతకు పాటుపడిన వారికే పదవులు కట్టబెట్టేలా ప్లాన్ వేస్తున్నారు. అయితే పదవులకోసం పార్టీ మారిన వారికి కాకుండా 2017కంటే ముందు నుంచి పార్టీలో పనిచేసిన వారికే పదవులంటూ ఇప్పటికే అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో పలువురు సీనియర్లు పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. పార్టీలో తనకంటే సీనియర్లు ఎవరున్నారంటూ బేరీజు వేసుకుంటున్నారు. ఇన్నేళ్లకు తమకు పార్టీలో గుర్తింపు లభిస్తోందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.







11

## తల్లడిల్లిన తల్లి హృదయం

- విష జ్వరంతో కుమారుడి మృతి..
- సొంత ఇల్లు లేక రోడ్డుపైనే మృతదేహంతో పడిగాపులు
- నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద గ్రామంలో విషాదం



10

జ్వరంతో మృతి చెందిన కొడుకు అంత్యక్రియలు నిర్వహించలేని దుస్థితిలో ఓ తల్లి పడిన వేదన వర్ణనాతీతం. చింతకింది లక్ష్మణ్-సుప్రియ దంపతులు మూడేళ్ల కిందట బతుకుదెరువు కోసం లక్ష్మణచాందకు వచ్చారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుడున్నారు. నాలుగు రోజుల క్రితం లక్ష్మీకాంత్ (12)కు జ్వరంరాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సుప్రియ పుట్టెడు దుఃఖంతో శుక్రవారం ఉదయం కొడుకు మృతదేహంతో లక్ష్మణచాందకు వచ్చింది. సుప్రియ ఉంటున్నది అద్దె ఇల్లు కావడంతో రోడ్డుపైనే మృతదేహాన్ని ఉంచి కన్నీరుమున్నీరుగా విలపించింది.

## ఎరక్కపోయి ఇరుక్కున్నారు

- పులుల ట్రాకింగ్ కోసం అమర్చిన సీసీ కెమెరాలకు చిక్కిన వేటగాళ్ళు
- పోలీసులకు దొరికి పోతామని భయంతో సీసీ కెమెరాలు దొంగిలించిన వైనం -11



12

థర్మల్ పవర్ ప్లాంటు ఉద్యోగులు

## అప్రమత్తంగా ఉండాలి

### ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం సూచన

- ప్రతీ ఉద్యోగి తప్పనిసరిగా తమ ఐడీ కార్డు వెంట ఉంచుకోవాలి
- ప్లాంటు పరిసరాల్లో అనుమానితులు కనిపిస్తే వెంటనే సంబంధిత సెక్యూరిటీ సిబ్బంది సమాచారం అందించాలి
- అవసరమైతే తప్ప ఎవరూ బయటకు వెళ్లొద్దు..
- బయట వ్యక్తుల నుంచి ఏవైన పార్సిళ్లు వస్తే తీసుకోవద్దు
- సీఐఎస్ఎఫ్ నెం.8332974224కుసమాచారం ఇవ్వాలి
- సమావేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ జీఎం శ్రీనివాసులు..

## బ్రిడ్జి నిర్మాణ పనులు వేగిరం చేయండి



## దేశం రక్షణ కోసం..
## దేనికైనా సిద్ధమే..!



వివరాలు 11లో

- దేశ రక్షణ కోసమే ఆర్మీలోకి..
- ఎటువంటి త్యాగానికైన సిద్ధం
- మంచిర్యాల జిల్లాకు చెందిన ఆర్మీ హవల్దార్ కొప్పుల అశోక్ భావోద్వేగం..
- ఎమర్జెన్సీ కాల్ రావడంతో వెంటనే విధుల్లోకి
- కేంద్ర మంత్రి అమిత్ షా ఆదేశంతో విధుల్లో చేరేందుకు బయలుదేరి వెళ్లిన కొప్పుల అశోక్




## ఆధునిక వ్యవసాయంపై రైతులకు
# అవగాహన కల్పించాలి

**- రబీ సీజన్‌లో పంట మార్పిడిని ప్రోత్సహించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)**
రైతులు శాస్త్రీయ పంట సాగులే కాకుండా భూసారం సంరక్షించుకునే విధంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మ్యాట్రిక్స్ సిఈఓ ఉదయ్ కుమార్‌లతో కలిసి వ్యవసాయ డివిజనల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండలం వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన-పట్టు పరిశ్రమశాఖ అధికారులు, సూక్ష్మ నీటిపారుల శాఖ జిల్లా సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పంటలైన వరిధాన్యం వంటి పంటలను మార్పు లేకుండా సాగు చేయడం వలన భూసారం దెబ్బతింటుందని, పంట మార్పిడి విధానాన్ని అవలంభించడం వలన భూసారం పెంపొందించడంతో పాటు భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయల సాగు, వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అధిక దిగుబడితో ఆదాయం పొందడమే కాకుండా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం పంట సాగు ప్రారంభం ఆలస్యం కావడంతో అకాల వర్షాల కారణంగా నష్టం జరుగుతుందని, ముందుస్తుగా పంట సాగు ప్రారంభించినట్లయితే ప్రకృతి వలన కలిగే నష్టాల నుండి బయట పడవచ్చని తెలిపారు. ఖరీఫ్లో సన్నరకం వడ్ల పంట సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, రబీ సీజన్లో పంట మార్పిడిని ప్రోత్సహించి అధిక ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో ఫెర్టిలైజర్, విత్తనాల నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు, ఆఫ్లైన్ నిల్వలను పరిశీలించాలని, మండలంలో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి ఆదాయం పొందుతున్న రైతుల ద్వారా రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు పంట సాగు మెళకువలు, దిగుబడి, మార్కెటింగ్, కనీస మద్దతు ధర ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీ జంతువుల నుండి పంట నష్టానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పామాయిల్ పంట సాగు చేసేలా రైతులకు వివరించాలని, గిరిజన ప్రాంతాలు, అటవీ, పోడు భూములలో వెదురు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, మిగతా అనువైన ప్రాంతాలలో కూరగాయలు సాగు చేసేలా చూడాలని తెలిపారు. పప్పుధాన్యాలు పంట సాగులో దిగుబడి అంచనా వేసి అధిక మొత్తంలో ఉన్నట్లయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు పంట సాగు ప్రక్రియను పర్యవేక్షిస్తూ ప్రతి చర్యను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పంట సాగులో సందేహాలు, అనుమానాలు ఉన్నా, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి తవ్వకాలకు అనుమతి

- దరఖాస్తుల ఆహ్వానం
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో గ్రావెల్ తవ్వకాల అనుమతి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు మొదటి గ్రావెల్ మట్టి, గ్రావెల్ ఉన్న ప్రదేశమును వెతికి, మండల సర్వేయర్ లైసెన్స్, సర్వేయర్‌తో స్కెచ్ గీయించుకొని, పాస్‌బుక్, ఆధార్‌లతో గ్రావెల్ అనుమతి తీసుకోవాలని, అందుకు ఉప సంచాలకులు గనులు భూగర్భ శాఖ, నిజామాబాద్‌కు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆ దరఖాస్తులను పరిశీలించి సర్వే తనిఖీ చేసి తగిన ప్రతిపాదనలు సంచాలకులు గనులు, భూగర్భ శాఖ ఆదిలాబాద్ ఉపసంచాలకుల కు పంపించడం జరుగుతుందని, అనంతరం ఉప సంచాలకులు తాత్కాలిక గ్రావెల్‌కి అనుమతిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రావెల్ మట్టి, గ్రావెల్‌కు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నృత్య ప్రదర్శనకు వెళ్లిన ఆదివాసీ
# సకల కళ సంక్షేమ బృందం

**ఇచ్చోడ, మే 9 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలం దుబార్‌పేట గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘానికి తమిళనాడు నుండి పిలుపు రావడంతో శుక్రవారం కళాకారుల బృందం తమిళనాడుకు బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ, ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ తమిళనాడులోని తంజావూరులో నిర్వహించనున్న సెలంగైనాదం అనే కార్యక్రమాన్ని ఎస్‌జెడ్‌సిసి వారు నిర్వహించగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘానికి ఈ కార్యక్రమంలో గుస్సాడీ కొమ్ముకోయ నృత్యాన్ని ప్రదర్శించడానికి ఆహ్వానించారని ఆయన తెలిపారు. ముందుగా కేబీ కాంప్లెక్స్‌లో కొమరం భీమ్ విగ్రహానికి నివాళులు అర్పించి బయలుదేరారు. కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్



ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్, కార్యదర్శి కాత్లే ఆనంద్, రాము, రాజేంద్రప్రసాద్, లింగు జలంధర్, దేవురావు, పవన్, సందీప్, పవన్, లక్ష్మణ్, చరణ్, ఉదయ్, అక్షయ్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కాంట్రాక్టర్ గుట్ట ప్రవీణ్ హఠాన్మరణం



**ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రముఖ కాంట్రాక్టరుగా పేరు పొందిన స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గుట్ట ప్రవీణ్ (46) శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. హైదరాబాద్‌లో తన నివాసంలో తెల్ల వారుజామున గుండెపోటు రావడంతో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించే ప్రయత్నం చేశారు. అక్కడే ఆయన మరణించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రవీణ్ జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు భవనాల నిర్మాణం చేపట్టారన్న పేరుంది. అందరితో కలుపుగోలుగా ఉండేవారని చెబుతారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సాయంత్రం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమ యాత్రలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, కాంగ్రెస్ నేతలు ఆడే గజేందర్, గోక గణేష్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు
# శుభాకాంక్షల వెల్లువ

**నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షల సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో వివిధ శాఖల అధికారులు గోవింద్, జీవరత్నం, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరసింహారెడ్డి, అశోక్, శంకరయ్య, రామ్ గోపాల్, విష్ణువర్ధన్, భాలిక్ అహ్మద్, రాజేందర్, సుభాష్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారం



**ఇచ్చోడ, మే 9 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలంలోని అరుణోదయ మండల సమాఖ్యలో సీసీగా పని చేస్తున్న కడధరప్ భాస్కర్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఇచ్చోడ క్లస్టర్ పరిధిలో బ్యాంకు రుణాలు, ఎంటర్ప్రైజెస్, స్కూల్ పిల్లల టీచింగ్ సెంటర్లు 100% పూర్తి చేసినందుకు గాను రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోథ్, మే 9 (ప్రభాత సమాచారం)**
పొచ్చెర సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ శ్రావణ్ తెలిపారు. పొచ్చెర సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కొరకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు కమల్ దాస్ మృతి

**సంఘీభావం తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు**



**కుభీర్, మే 9 (ప్రభాత సమాచారం)**
కుభీర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోరేఖర్ కమల్ దాస్ అనారోగ్యం మృతి చెందారు. గత రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అలాంటి వ్యక్తి అకాల మరణం చెందడంతో మండల ప్రజలతో పాటు జిల్లా జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యానికి గురైన ఆయన వృత్తికి దూరమయ్యారు. గత 15 రోజులుగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. గురువారం రాత్రి పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాసవిడిచారు. ఆయన మరణ వార్త తెలియడంతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి జిల్లా, మండల నాయకులు సైతం మరణ వార్తతో దిగ్భ్రాంతి చెందారు. శనివారం ఉదయం కుభీర్‌లోని తన నివాసంలో అంత్యక్రియలు జరగనున్నాయి. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రతినిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తి కమల్ దాస్ అని పలువురు కొనియాడారు. జర్నలిస్ట్ వృత్తిలో ఉండి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిదీత్తుభ్రముఖిగా నిలిచి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి కమల్‌దాస్ అని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వ్యక్తి మృతి చెందడంపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రముఖ దిన పత్రికల్లో జిల్లా స్టాపర్‌గా పని చేశారు.

# అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)
అస్పరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా నార్నూర్‌లో రీచార్జ్ స్ట్రక్చర్స్, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, డ్రెయిన్లపై సాచురేషన్ ప్రాతిపదికన పనుల పురోగతి పై శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నార్నూర్ బ్లాక్ డెవలప్మెంట్ కోసం నీతి- ఆయోగ్ వాటర్ పునరుద్ధరణ ప్రాజెక్ట్ లో భాగంగా చెరువు పూడిక పనుల అప్ డేట్ పనుల వివరాలపై చర్చించి మండలంలోని 14 గ్రామాల్లో (బాలన్ పూర్, నార్నూర్, గంగాపూర్ ట్యాంక్%1, ట్యాంక్ -2) 4 గ్రామాల పనులు నిరంతరంగా జరుగుతున్నాయని మిగతా చెరువుల పూడిక పనులు 2,3 రోజుల్లో మొదలయి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ సోక్ పిట్ 63 జిపి లలో మంజూరుచేసి పనులు ప్రారంభించడం జరిగిందనీ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నీటిని పారవేయడానికి ఒక సరళమైన ఆర్థికంగా సమర్థవంతమైన పద్ధతిలో సెప్టిక్ ట్యాంక్ నుండి శుద్ధి చేసిన మురుగు నీటిని భూమిలోకి ఇంకెలా సోక్ పిట్ లు సాధారణంగా కప్పబడిన రంధ్రాలతో కూడిన గదులు, ఇవి నీటిని నెమ్మదిగా భూమిలోకి ఇంకిపోయేలా చేస్తాయని సోక్ పిట్ ల ఉపయోగం




పర్యావరణానికి మేలు చేస్తుందని కమ్యూనిటీ సోక్ పిట్ల వల్ల కలిగే ప్రయోజనాలు: గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి నిర్వహణకు ఒక సరళమైన ఆర్థికంగా సమర్థవంతమైన పద్ధతి, ప్రాంతీయ జల వనరులను కాపాడుకోవడానికి సహాయపడుతుంది, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది, ప్రజలకు పరిశుభ్రతను కల్పిస్తుందని గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టి లక్ష్యాలను సాధించాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పథకంలో భాగంగా నార్నూర్ మండలం సంబంధిత జీపీలలో నిర్మించతలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రెంట్ , ఓన్ అంగన్వాడి కేంద్రాలు మొత్తం 77 లో పూర్తి కాని టాయిలెట్స్ ద్వారా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. తాగునీరు 51 లో 18 తాగునీటి వసతి, విద్యుత్ 48లో 21 కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి, శ్యామ్ మామ్ పిల్లల పురోగతి, ఐరన్ ఫోలిక్ మాత్రలు, ఫాం ఫాంట్, బోర్ వెల్స్, డ్రింకింగ్ వాటర్, పొలంబాట, ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పైచర్చించారు. వివిధ అంశాలలో ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని, క్రిటికల్ హేబిటేషన్ లలో పనులు వేగవంతం చేసి వర్షాకాలం రాకముందే ముగించాలి. ఈ కార్యక్రమంలో రవీందర్, ఎన్జీఓ ప్రతినిధులు సాయి, సుధాకర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

జన్నారం, మే 9 (ప్రభాత సమాచారం)
ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జన్నారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న కారణంగా జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఇంట్లో చొరబడి తనిఖీలు చేశారని పేర్కొన్నారు. నిరసనలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి లింగన్న గౌడ్, కోశాధికారి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి జాడి వెంకటయ్య సభ్యులు వేణుగోపాల్, రమేష్, ప్రశాంత్ సత్యం,మహేష్, శివరామకృష్ణ పవన్, శంకర్, నరసయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న పుస్తకాలు



నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా అందించే నోటు పుస్తకాలు శుక్రవారం నిర్మల్ కు చేరుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. ఈ పుస్తకాలను పట్టణంలోని మార్కెట్ కమిటీ గోదాములో నిలువ ఉంచి పాఠశాల తెరిచే నాటికి అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారి వివరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కార్యాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### చేనేత, జౌళి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి

## దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో నూతనంగా మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ - హైదరాబాద్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి కేటాయించిన 60 సీట్ల భర్తీ కొరకు చేనేత, జౌళి సాంకేతిక డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కరీంనగర్ చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ ద్వారా 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుకు యువత నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈ అంశంపై ఈ నెల 16వ తేదీన ఉదయం 11.30 గం.ఎలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు హైదరాబాద్ నుండి టి.జి.ఎస్.సి.ఓ. జనరల్ మేనేజర్ హాజరవుతారని తెలిపారు. చేనేత కార్మికులు పెద్ద ఎత్తున సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని, దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయంలో, 9849391548, 8520079865 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)
ఈ నెల 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మి కులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలదాసు పిలుపునిచ్చారు. శుక్రవారం బెల్లంపల్లిలో సార్వత్రిక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు తలపెట్టినట్టు పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని మండిపడ్డారు. సంపద సృష్టికర్తలైనా కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసే కార్మిక చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసీ, కేవలం కార్పొరేటు వ్యాపార వర్గాలకు అనుకూలతకు వంత పాడుతున్నారన్నారు. కార్మిక చట్టసవర్లను వ్యతిరేకిస్తూదేశ వ్యాప్త సమ్మె జరగబోతోందన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, ఆడెపు రాజమొగిలి, హమాలీ కార్మికులు చంద్రశేఖర్, నరేష్, సతీష్, రమేష్, రవి, శ్రీనివాస్, మొగిలి,సత్తయ్య పాల్గొన్నారు.

## రాత్రి పదిన్నరకు వ్యాపార సముదాయాలు మూసివేయాలి



ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)
పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడంలో భాగంగా పట్టణంలోని వ్యాపార సముదాయాల యజమానులు రాత్రి 10:30కు వారి దుకాణాలను మూసివేయాలని 1 టౌన్ సీఐ సునీల్ కుమార్ అన్నారు. గత 3 రోజుల్లో రాత్రి పదిన్నర తర్వాత తెరచి ఉంచిన వ్యాపార సముదాయాల యజమానులకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి పదిన్నర తర్వాత వ్యాపార సముదాయాలను మూసివేయాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా పట్టణంలో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు వ్యాపార సముదాయాల యజమానులు నిర్లక్ష్యం వహిస్తూ దుకాణాలను తెరిచి ఉండడంతో వారికి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించామన్నారు. తెరచి ఉంచిన వ్యాపార సముదాయాలలో ముఖ్యంగా పాన్ షాప్, టీ షాప్ లు, కిరాణా షాప్, హోటల్స్, పలు రకాల వ్యాపార సంస్థల యజమానులు ఉన్నట్లు తెలిపారు. అందులోని పది మంది పై 10 కేసులు నమోదు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



### చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్‌ను

## కలిసిన కలెక్టర్, డీసీపీ

మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)
జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా న్యాయమూర్తులు, డిసిపి. ఎ.భాస్కర్, సింగరేణి అధికారులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

### శాంతిఖనిని సందర్శించిన

## జీఎం దేవేందర్

బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి శాంతిఖని భూగర్భగనిని మందమర్రి జీఎం దేవేందర్ సందర్శించారు. శుక్రవారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఉదయం షిఫ్టులో శాంతిఖనికి వచ్చిన ఆయన అధికారులతో మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, గని పరిస్థితిని కార్మికుల పని తీరును తెలుసుకున్నారు. అనంతరం గనిలోకి దిగారు. భూగర్భంలో ఉత్పత్తి ప్రక్రియ పనితీరును పరిశీలించేందుకు ఆయన ఈ విజిట్ చేశారు. ఆయన వెంట ఏజెంట్ అబ్దుల్ ఖదీర్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, గని రక్షణ అధికారి పి.రాజు, గని సంక్షేమ అధికారి రవికుమార్ తదితరులున్నారు.



# మంచిర్యాల జిల్లాలో వేగంగా ధాన్యం సేకరణ



మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం) జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 251 కేంద్రాలు ద్వారా 7 వేల 990 మంది రైతుల వద్ద నుండి 65 వేల 970 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 39 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్‌లోని 56 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలన్నారు.ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందన్నారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.



## శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు

నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం) హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఐదు రోజులపాటు నిర్వహించిన ఉపాధ్యాయుల విద్యా సామర్థ్యాల పెంపు శిక్షణను పూర్తి చేసుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈనెల ఐదు నుంచి తొమ్మిది వరకు నిర్వహించిన శిక్షణలో జిల్లాకు చెందిన మురళీధర్, గంగాదాస్, ఎల్లయ్య, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి జిల్లాస్థాయిలో ఎంపికై శిక్షణ తీసుకున్నారు. వీరు త్వరలో నిర్మల్ జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు.

## ఆర్మీకి మద్దతుగా పూజలు



బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం) భారత్-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని వేద పండితులు, నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ మధ్య హోమం, శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత త్రివిధ దళాలకు ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురు కావద్దని, సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని, శత్రుదేశం పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని, ఆపరేషన్ సింధూర్ (యుద్ధం) విజ యవంతంగా ముగియాలని పూజలు చేశారు. కార్యక్ర మంలో దేవస్థానం చైర్మన్ మాసాడి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, నాయకులు సంగీత, గోవర్ధన్, శ్రావణ్, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం
## దరఖాస్తులు చేసుకోవాలి



నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం) ల్యాండ్ రికార్డ్ సర్వే శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్ల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ల్యాండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ రాథోడ్ కిషన్ తెలిపారు. నిర్మల్ జిల్లాలోని మున్సిపల్‌తో పాటు అన్ని మండలాల్లో ఇంటర్లో గణితం ఐటిఐ డ్రాఫ్టన్ సివిల్ ఇంజనీర్ డిప్లమా సివిల్ ఇంజనీర్ బిటెక్ తదితర కోర్సులు పూర్తి చేసుకున్న వారు ఈ 17 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 18 నుంచి 30 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు ఐదేళ్ల వయో సడలింపు ఉంటుందని తెలిపారు. శిక్షణ కోసం ఓసి లకు 10000 బీసీలకు 5000 ఎస్సీలకు 2500 ఫీజు ఉంటుందని ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. జిల్లాలోని కార్యాలయంలో గల 9849041489, 7032634404, 9440194 7339 నంబర్లను సంప్రదించాలన్నారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మందమర్రి, మే 9 (ప్రభాత సమాచారం) ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లో శుక్రవారం బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ టూరిస్టులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సైన్యానికి అభినందనలు తెలుపుతున్నారన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు దీక్షితులు, శ్రీనివాస్, రవిసాగర్, వినయ్, రంగు శ్రీనివాస్, సమ్మయ్య, రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పోలీసుల తీరుపై జర్నలిస్టుల నిరసన

నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం) నిజాలను నిక్కచ్చిగా, వాస్తవాలను ఉన్నవి ఉన్నట్లుగా ప్రచురిస్తున్న వార్తాపత్రికలపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోలీసులు ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డి నివాసంలో సోదాలు జరపడంపై అన్ని జర్నలిస్టు సంఘాలు, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలో నిరసన తెలిపారు. విశ్రాంతి భవనం నుంచి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. కలెక్టర్ అభిలాష అభినవక్కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. రాజకీయపరమైన కక్ష సాధింపు చర్యలను జర్నలిస్టులపై చేపట్టడం దారుణమన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేలా చూడాలని కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వంతోపాటు సమాచార పౌరసంబంధాలశాఖ దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. నిరసనలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐజేయూ), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (143), తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్, మున్నూరు కాపు జర్నలిస్టు యూనియన్, తెలుగు ప్రింట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్, నిర్మల్ ప్రెస్ క్లబ్, తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





## నిర్మల్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో
## పోలీసుల తనిఖీలు

నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం) నిర్మల్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో శుక్రవారం పోలీసులు ఆకస్మికంగా తనఖీలు నిర్వహించారు. బస్టాండ్ సముదాయంలో ఉన్న వారి సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికులకు పలు ముందస్తు జాగ్రత్తలను తెలిపారు. ఎలాంటి అనుమానాలు ఉన్న తమకు సమాచారం అందించాలన్నారు. సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారిపై శాఖపరమైన పర్యవేక్షణ ఉంటుందన్నారు. రాత్రి సమయాలలో బస్ స్టేషన్‌లో ఉన్న వారి వివరాలను సేకరించాలన్నారు.

## వెన్నెల గద్దర్‌ను సన్మానించిన
## కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఉట్నూర్, మే 9 (ప్రభాత సమాచారం) తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణ నివాసానికి వచ్చారు. ఈమేరకు వెన్నెల గద్దర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ జాదవ్, విశాల్, అతీష్ పూల మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు వెన్నెల సూచించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం) యవత్మాల్ జిల్లా పెరాడి గ్రామానికి చెందిన కరాడే చంపత్ (27) రిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు టూటౌన్ ఎస్సై విష్ణుప్రకాశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మద్యానికి బానిసైన చంపత్ పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకం అర్హులకే ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన వారికే చెందాలని సీపీఐ బెల్లంపల్లి పట్టణ సమితి కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య డిమాండ్ చేశారు. బెల్లంపల్లి లోని 34 వార్డులలో వార్డు సభలు నిర్వహించి పేదలను గుర్తించి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కానీ వార్డు సభలు పెట్టకుండా కొంతమంది నాయకులు ఇష్ట రాజ్యంగా వారి అనుచరులకు పక్కా ఇల్లు ఉన్నవారికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన్నారు. పట్టణంలోని 34 వార్డులలో సభలు పెట్టించి అర్హులైన వారిని గుర్తించి జాబితాను ప్రకటించాని కోరారు. ఎంపిక చేసిన అర్హ జాబితాను మున్సిపల్ ఆఫీసులో నోటీసు బోర్డులో అంటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల సీపీ ఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామచందర్, కుందేళ్ళ శంకర్, శనిగారపు రాజేందర్, నాయకులు కలువల రాయమల్లు, కొత్తూరు కుమారస్వామి, బాపు, లింగయ్య పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు - మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**భీమారం, మే 9 (ప్రభాత సమాచారం)**
రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం భీమారం మండలంలోని అంకుశాపూర్, కొత్తపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమి క పాఠశాలలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవే శపెట్టిన భూభారతి నూతన అర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి భూసమస్యల సంబంధిత దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ నెల 20న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే పరిష్కరించేందుకు మరింత అవకా శం ఉంటుందని, గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భీమారం తహశీల్దార్ సదానందం, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇబ్బందులు లేకుండా ధాన్యం కొంటాం

**దండేపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరిధాన్యంను కొనుగోలు చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్ డీవో) అధికారి కిషన్ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో పాటు నెల్కి వెంకటాపూర్ కర్ణపేట, మామిడిపల్లి, లింగాపూర్, నాగసముద్రం గ్రామా ల్లో ఏర్పాటు చేసిన దాన్యం కోనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన సం దర్శించారు. మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం కోనుగోలు కేంద్రా లకు తీసుకరావలన్నారు. ధాన్యం తెచ్చేటప్పుడు తాలు లేకుండా తేమ శా తం తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయిం చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడను కల్పించాలన్నారు. కేంద్రాలలో గన్నీ సంచుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోని లే కుంటే తెప్పించుకోవాలన్నారు. తూకం వేసి ధాన్యం బస్తాలను ఎప్పటిక ప్పుడు రైస్‌మిల్లుకు తరలించాలని, లారీల కొరత లేకుండా ఏర్పాటు చేయా లన్నారు. లారీ అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే లారీలను ఏర్పాటు చేస్తామన్నారు.

# పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలి

**మందమర్రి, మే 9 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో పారిశుధ్య పనుల ను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని మామిడిగట్టు, శంకర్‌పల్లి గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోడ్లను, మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలన్నారు. మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిం చాలన్నారు. నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని, నీరుపోయాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి, రాజేష్ పాల్గొన్నారు.



# స.హ చట్టం ద్వారా కోరిన సమాచారం ఇవ్వాలి




**నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం)**
సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై శుక్రవారం నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్, జాతీయ మానవ హక్కుల సహాయ సంఘం నిర్మల్ జిల్లా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్మల్ మున్సిపాలిటీకి వివిధ పథకాల కింద వచ్చిన దరఖాస్తుల సమాచారాన్ని ఇవ్వాలని అధికారులను కోరినా వారు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు మున్సిపల్ కమిషనర్‌కు వివరించారు. సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 6(1) ప్రకారం సంబంధిత అధికారులు దరఖాస్తుదారునికి సహకరించాల్సి ఉందన్నారు. దరఖాస్తుదారుడు కోరుతున్న సమాచారం అదే ప్రభుత్వ యంత్రాంగానికి చెందినది కానట్లయితే ఆ దరఖాస్తును పౌర సమాచార అధికారి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగానికి సెక్షన్ 6(3) ప్రకారం పంపించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలోఅబ్దుల్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**భీమారం, మే 9 (ప్రభాత సమాచారం)**
మండల ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం భీమారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను తహసీల్దార్ సదానందంతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం మండల కేంద్రం, మద్దికల్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహకులకు సూచనలు చేశారు. రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం అంకుశాపూర్, కొత్తపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. భూభారతి చట్టంలో భాగంగా భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించారు. విద్యార్థులకు వివిధ రకాల అంశాల్లో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సమగ్ర ఆగ్రో ఇండస్ట్రీస్ రైసుమిల్లును ప్రత్యేక తహ సీల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. సీఎంఆర్ లక్ష్యాల సాదన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# హమాలీల సంఖ్యను పెంచి అన్‌లోడింగ్ వేగిరం చేయాలి

## మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)**
కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం లోడుతో మిల్లులకు వస్తున్న లారీలను వెంట వెంటనే చేసి తిరిగి పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మందమర్రి మండలం అందుగులపేటలోని వాసవి రైస్ మిల్లును సందర్శించి నిర్వాహకులు, హమాలీలతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లోడును తక్షణమే దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సిఎంఆర్ లక్ష్యాల సాధన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, తహశిల్దార్ భోజన్నలతో పాటు సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికే ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ వార్డు 1 ఎస్సీ కాలనీలో గల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలోని లబ్ధిదారుడి ఇంటిని పరిశీలించి, లబ్ధిదారుడి ఆదాయం, కుటుంబ నేపథ్యం, రేషన్ కార్డు వంటి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హత లేని పేర్లు జాబితాలో ఉన్నట్లయితే విచారించి వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అర్హులకు మాత్రమే ఇండ్లు మం జూరు చేస్తుందని, ఈ నేపథ్యంలో జాబితా లో గల పేర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి...**
నర్సరీలో పెంచుతున్న ముక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటే ష్ ధోత్రే అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలోని నర్సరీని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సరీలోని మొక్కలు ఉండిపోకుండా ప్రతిరోజు సకాలంలో నీటిని అందించాలని, పశువులు రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం అడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుప త్రిలోని వార్డులు, హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా వైద్యులు, సిబ్బంది విధులకు గైర్హాజరు కాకూడదని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో రూర్బన్ పథకం క్రింద నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్డి సముదాయము నిర్మాణ పనులను పరిశీలించి జూన్ మొదటి వారంలోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.



## పోలీసుల విస్తృత తనిఖీ

**ముథోల్, మే 9 (ప్రభాత సమాచారం)**
అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలో ఆయా ప్రాంతాలలో నిర్వహించే తనిఖీలను శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో జిల్లాలో ఏకైక రైల్వే స్టేషన్ ఆయన బాసరలో స్వయాన ఎస్పీ జానకి షర్మిల నిర్వహించారు. పోలీస్ శాఖలో నూతనంగా ఏర్పాటు చేసిన శివంగి టీం, బాంబు స్కాడ్‌తో పాటు పలు టీమ్లతో రాత్రి రైల్వేస్టేషన్ ను పూర్తిగా తనిఖీ చేశారు. అనంతరం గోదావరి ఘాటును క్షుణ్ణంగా పరిశీ లించి డాగ్స్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో స్థానిక మండల పోలీసులు పాల్గొన్నారు.

## గన్ని సంచుల కొరత రానీయొద్దు



**దస్తురాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
దస్తురాబాద్ మండలం రేవోజిపేట గ్రామంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. కాగా సిబ్బంది రైతులకు గన్ని సంచులు ఇవ్వడం లేదని దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన అదనపు కలెక్టర్‌ వెంటనే గన్ని సంచులు అవసరానికి తగినట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల అధికారులు ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆసిఫాబాద్ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్కుమార్ అన్నారు. ఈ నెల 12న అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదన్నారు. స్టాఫ్ నర్సుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. శిబిరంలో 15 మంది పాల్గొనగా, 15 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సుల సూపరింటెండెంట్ ఇందుమతి, హెడ్‌నర్సులు ఏసుకరణ, సఫియా, కుసుమ, స్టాఫ్ నర్సులు శ్రీదేవి, పద్మ, సృజన, సునీత, సుమిత్ర, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామసభలు బలోపేతం చేస్తాం : డీపీవో



**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మెరుగైన పాలన కోసం గ్రామసభలు బలోపేతం చేస్తామని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్ అన్నారు. పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం- 2018 ప్రకారం గ్రామ సభ పాత్ర, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, మహిళా సాధికారత, బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు.. ఇతర అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు అధిగమించేందుకు సాయం అందించే అంశాలపై చర్చించామన్నారు. కార్యక్రమంలో 35 మంది పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు ధాన్యం సేకరించాలి



**కాసిపేట, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబం ధనల మేర కు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పిపిసి ఇంచార్జీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఆదే శించారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం మల్కపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, తహసీల్దార్ భోజన్నలతో కలిసి సందర్శించి వరిధాన్యం పరిశుభ్రత యంత్రం పనితీరును, రైతు కుప్పక పోసిన ధాన్యం తేమ శాతంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్‌గా చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ డి వి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి నిర్మూలనలో భాగంగా పోలీస్ అధికారులకు వేయింగ్ మిషన్ల ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించిన, గంజాయి సరఫరా చేసినట్లు తెలిస్తే 8712670551 / 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గంజాయి రహిత జిల్లా కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిసీఐ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆసిఫాబాద్ ఎస్‌హెచ్‌ఓ బుద్దే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్డి రోడ్డు పనులు పూర్తి చేయాలి

**కౌటాల, మే 9 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలం ముత్యంపేట నుంచి పార్డి వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోడ్డు పనులు పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్ అలసత్వం వహిస్తున్నాడని ఆరోపించారు. రోడ్డు పనులు సకాలం లో పూర్తి చేయకపో వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు పనులను వేగవంతం చేయకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. నాయకులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా లబ్ధికారుల ఎంపిక

**- 26లోగా రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి**
**- బ్యాంకులకు జాబితాను పంపాలి - 29వ తేదీలోగా జిల్లా మీటింగ్ ఏర్పాటు**
**గూగుల్ మీట్ ద్వారా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష**

**ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణా ల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితా ను పంపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సం బందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారంగూగుల్ మీట్ ద్వారా సంబంధిత కారులతో పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు లబ్దిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. ఈ నెల 12 వరకు డెస్క్, బ్యాంక్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని, 13వ తేది నుండి 19వ తేదీ వరకు మండల్ లెవెల్ సమావేశాలు నిర్వహించుకోవాలని, అనంతరం కార్పోరేషన్ల వారీగా రెడీ చేసి 26వ తేది వరకు పూర్తి జిల్లా లెవెల్‌లో వెరిఫికేషన్ చేసుకొని 29వ తేదీలోగా జిల్లా మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మొత్తం 48,175 రాగా అందులో 38,911 వెరిఫికేషన్ చేసి ఎక్సెల్ షీట్‌లో బ్యాంకులకు పంపించడం జరిగిందనీ, మిగి తా 27,496 వెరిఫికేషన్ చేసి బ్యాంకులకు పంపించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మండల, గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తుల లిస్టును పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు. గూగుల్ మీట్‌లో ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, డీఆర్డిఓ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆల్ మేజర్ బ్యాంక్స్, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.



## పొట్టపెల్లిలో మూడు విద్యుత్ మోటార్ల చోరీ

**లక్ష్మణచాంద, మే 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మూడు విద్యుత్ మోటార్లు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన రైతులు చించోలి సాయన్న, పోతుగంటి శ్రీధర్, పీచర గ్రామానికి చెందిన బెడద నరేశ్ పొట్టపెల్లి గ్రామ సమీపంలోని డీ-16 కాలువ వద్ద విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి నీటిని పంటలకు మళ్లిస్తున్నారు. గురువారం అర్ధ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు రైతులకు చెందిన మోటార్లను, విద్యుత్ కేబుల్తో సహా ఎత్తుకె ళ్లారు. శుక్రవారం పొలాల వద్దకు వెళ్లిన రైతులు గమనించి బాధిత రైతులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు వెళ్లిన రైతులు మోటార్లను చూసి ఆవేదన చెందారు. మళ్లీ కొనుగోలు చేయాలంటే రూ.25 వేలు అవుతుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

## మందులు అందుబాటులో ఉంచాలి



**నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా డ్రగ్ స్టోర్‌లో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాల్ సింగ్, సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్‌ను శుక్రవారం పరిశీలించారు. అవసరమైన మందులను ఉమ్మడి జిల్లా మెయిన్ డ్రగ్ స్టోర్ నుంచి లేదా రాష్ట్రం నుంచి ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలని సూచించారు. వారివెంట నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డాక్టర్ సునీల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
ఇటీవల పహల్గాంలో భారత పౌరులను నిర్దాక్ష్యంగా కాల్చి చంపడంతో పాకి స్తాన్‌పై మన దేశ రక్షణ సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగం గా ఎమ్మెల్యే కోవలక్ష్మి శుక్రవారం జిల్లా కేం ద్రంలోని శ్రీకేశవనాథస్వామి ఆలయంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఒజ్జల నరేష్ శర్మ, శిరీష్ శర్మలు స్వామివారికి గణపతి పూజ, శ్రీదేవి భూదేవి సమేత కేశవనాథ స్వామివారికి పురుష సూక్త అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తు తం శత్రు దేశమైన పాకిస్తాన్‌పై మన రక్షణ బలగాలు చేపడుతున్న విరోచిత పోరోటానికి 140 కోట్ల మంది దేశ ప్రజలు ఐక్యంగా ఉంటూ సైనికులకు, ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టెర్రరిజం అంతం కావాలని ప్రపంచ దేశాలు సైతం భారత్‌కు మద్ద తు ఇవ్వడం శు భసూచికమన్నారు. ఈ సందర్బంగ భారత్ మాతాకీజై, జైజవాన్.. జైకిసాన్ అంటూ నినాదాలు చేశారు.



కేసుల దర్యాప్తులో అధునాతన

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
సిబ్బంది పోలీసు వ్యవస్థలో అందించబడిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నేరస్థులను పట్టుకోవాడానికి నిష్ణాతులు కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన సెంట్రల్ డిటెక్టివ్ ద్వారా ఆదిలాబాద్‌లోని నూతన ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కనుగొ నడంలో రెండు రోజులపాటు శిక్షణను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ వినియోగించుకొని నేరస్తుల ఖచ్చితమైన లొకేషన్ ప్రదేశాలను గుర్తించ డం, నేరాలను కనుగోనబడడం, నేరాల దర్యాప్తు, టవర్ డంప్, కాల్ డేటా ఎనాలసిస్, లోకేషన్ లాంటివి పరిజ్ఞానాల్లో సైబర్ నేరాలు వినియోగిస్తున్న ప్రస్తుత పద్ధతులు వాటిని ఛేదించే విధానాలను సిబ్బం దికి సంక్షిప్తంగా క్లుప్తంగా వివరించి శిక్షణను అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరస్థుల వినియోగించే ఆపరేటింగ్ సిస్టం, ఐపీ అడ్రస్, లొకేషన్, లాంటివి కనుగొనే పద్ధతి లను వివరించారు. అదేవిధంగా నెట్వర్క్ ప్రొవైడర్లతో మాట్లాడి కావాల్సినటువంటి సమాచారాన్ని తీసుకునే విధానం, ఉపయోగించవలసిన యాప్ ల పనితీరు పై వివరించారు. అదేవిధంగా న్యాయస్థానంలో నేరస్తులకు శిక్షలు పడటానికి కావలసినటువంటి పంచనామా రాయు విధానం, ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో, సోషల్ మీడియా నందు జరిగే సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కేసులలో విచారణ చేయు పద్ధతులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాదించి నిష్ణాతులు కావాలన్నారు. కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, అఖిలేష్ రావు సైబర్ ఎక్స్పర్ట్, శ్రీధర్ డిజిటల్ ఫోరెన్సిక్ ఎక్స్పర్ట్, మహేందర్ రెడ్డి సిడిఆర్ ఐ పి డి ఆర్ ఎక్స్పర్ట్ హైదరాబాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి...

## సింగరేణి సీఎండీ, రెవెన్యూ మంత్రి వద్దకు ఐఎన్టీయూసీ నేతలు

**మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి, సింగరేణి సీఎండీ వద్దకు ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ బీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో బృంద సభ్యులు కలిసి విన్నవించుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో సీఎండీ బలరాం నాయక్ ని, క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ముఖ్య నాయకుల బృందం కలిసి సమస్యలు వివరించారు.

**కార్మికుల సమస్యల కోసం సింగరేణి సీఎండీని...**
సింగరేణి కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎండీ బలరాం నాయక్‌కు జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఐఎన్టీయూసీ నాయకుల బృందం విన్నవించింది. ముఖ్యంగా పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్య



పరిష్కారం, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటీ కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలన్న విన్నవించారు.

**సొంతింటి కోసం రెవెన్యూ శాఖ మంత్రి వద్దకు...**
సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికుల సొంతింటి కోసం రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూడా బృందం మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించింది. సింగరేణి కార్మికుల కోసం సొంత ఇంటి పథకం త్వరితగతిన అమలు చేయాలనే విజ్ఞప్తి చేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ బీ జనక్ ప్రసాద్ వెల్లడించారు. మంత్రిని, సీఎండీని కలిసిన బృందంలో జనక్ ప్రసాద్ తో పాటు ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రవీందర్ రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టి పరిశుభ్రమైన మున్సి పాలిటీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అ న్నారు. శు క్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధి లోని డంపింగ్ యార్డును మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీలోని వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రతి రోజు వార్డులలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. సేకరించిన వ్యర్థాలలో ఉపయోగపడే వాటిని వేరు చేసి కంపోస్ట్ షెడ్డుకు తరలించి సేంద్రియ ఎరువు తయారీకి వినియోగించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగుకాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వార్డులలో నిబంధన లను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని అధికా రులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కొన సాగుతున్న అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందిం చాలన్నారు. ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా నీటి ట్యాంక్లు ఏర్పాటు చేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యో గుల హాజరు పట్టిక, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పురోగతి వివరాలను పరిశీలించారు. ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. వేసవి అయినందన మున్సిపల్ పరిధిలోని వార్డులలో గల ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సమత ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ప్రత్యేకంగా తాసిల్దార్ కృష్ణతో కలిసి పరిశీలిం చారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలకు సెలవులపై హర్షం

**బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడం హర్షనీయమని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు భానుమతి, కార్యదర్శి రాజమణి అన్నారు. శుక్రవారం బె ల్లంపల్లి తిలక్ స్టేడియంలో విజయోత్సవ సభ నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెల సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. మినీ అంగన్వాడీ కేంద్రాల టీచర్లను ప్రమోట్ చేశారని, యూని యన్ పోరాట ఫలితంగానే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని వివరించారు. గతంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ర మణ, మాజీ జిల్లా అధ్యక్షుడు సంకె రవి, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, మండల కన్వీనర్ దేవదాస్, నాయకులు అశోక్, అంగన్వాడీలు విరోనిక, సబిత, సత్యవతి, స్వాతి, అనురాధ, శంకరమ్మ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## క్రీడాదుస్తులు పంపిణీ



**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడాపాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపునకు హాజరైన విద్యార్థులకు శుక్రవారం డీఎస్వో మీనారెడ్డి, ఏసీఎంవో ఉద్దవ్ క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఈ క్యాంపులు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్ హెచ్ఎం జంగు, పీడీ, పీఈటీలు లక్ష్మణ్, పాండు, అరవింద్, రవీందర్, శ్రీను పాల్గొన్నారు.

## ఎన్సీడీ వ్యాధిగ్రస్తులపై దృష్టి సారించాలి

**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఎన్సీడీ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సీతారాం అన్నారు. ఎన్సీడీ వ్యాధిగ్రస్తులకు నిర్వహించే పరీక్షలు, వైద్యసేవలపై శుక్రవా రం జిల్లా కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బందికి ప్రోగ్రాం అధికారి వినోద్ కలిసి అవగాహన క ల్పించారు. డీఎంహెచో మాట్లాడుతూ నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ బాధితులకు క్రమపద్ధతిలో వైద్యం అందించాలన్నారు. సికిల్సెల్ ప్రోగ్రాంలో భాగంగా గిరిజన గ్రామాల్లో స్క్రీనింగ్ నిర్వహించా లని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ జెండా ఎగురవేస్తాం



**బోథ్, మే 9 (ప్రభాత సమాచారం)**
ప్రతీ పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్కుమార్ పేర్కొన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'బీసీ మేలు కోలుపు రథయాత్ర' శుక్రవారం బోథకు చేరింది. ఈ సందర్భంగా బోథ్లో బీసీ కులాల నాయకులతో కలిసి అంబేద్కర్, కొమురంభీం, శివాజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించినట్లు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా కులగణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా, పేదవారుగా ఉన్నారని తెలి పారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ అడాక్ కమిటీని నియమించారు. సభ్యులుగా జక్కుల వెంకటేశ్, మల్లెపూల శివారెడ్డి, కొండ స్వామి, గంగుల మల్లేశ్, కరిపి శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, తడక పోశెట్టి, ఏరుగట్ల రాజును నియమించారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, నామాని అర్జున్, స్థానిక కుల సంఘాల నాయకులు బీ గోవర్ధన్, ఈ శ్రీనివాస్, కర్ణ శ్రీనివాస్, ఆళ్ల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్‌కు నిధులు కేటాయించి ఉత్పత్తులు ప్రారంభించాలి



**మందమర్రి, మే 9 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో 2007 సం,,లో ప్రారంభించిన లీడ్ క్యాప్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులు కేటాయించి ఉత్పత్తులు ప్రారంభించాలని మాది హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పాలచెట్టు సమీపంలో ఏర్పాటుచేసిన లేడీ క్యాప్ భవనాన్ని భూములను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. లిడ్ క్యాప్ సాధనకు మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2007 సంవ త్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్మకారుల అభివృద్ధి కోసం పట్టణంలో 25 ఎకరాలలో లిడ్ క్యాప్ కోసం భూమిని కేటా యించి నప్పటికీ అది కేటా యింపు గానే మిగిలి పోయింది తప్ప ఉత్పత్తులు ప్రారంభించ కుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రారంభించేలా చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. అంటే కాకుండా కేంద్ర ప్రభుత్వం తన వాటా 80 శాతం నిధులను వెంటనే కేటాయించి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడం మూలంగా లీడ్ క్యాప్ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారులు డేగ కన్ను వేసి సొంతం చేసుకోవాలని చూస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ, లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పోత్తూరి రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి, విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్, సంతోష్, కనకయ్య, నందిపేట రవి, బచ్చలి నరసయ్య, కుమార్, రాయమల్లు, సుద్దాల జనార్ధన్, మంతెన సుమన్, బత్తుల సరిత, బొడ్డు వినోద, తోకల నిరోష, కాంపల్లి లక్ష్మి, మామిడిపెల్లి ప్రకాష్, శివ, వేల్పుల కిరణ్, కొలుగూరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.



## ఆర్మీకి మద్దతుగా పూజలు

**ఆసిఫాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావాలని జిల్లా కేంద్రంలోని కేశవనాథస్వామి ఆలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి శుక్రవారం పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఒజ్జల నరేశ్ శర్మ, శిరీష్ శర్మ స్వామివారికి గణపతి పూజ, శ్రీదేవి భూదేవి సమేత కేశవనాథ స్వామివారికి పురుషసూక్త అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శత్రుదేశం పాకిస్తాన్పై మన రక్షణ బలగాలు చేపడుతున్న విరోచిత పోరాటానికి 140 కోట్లు ప్రజలు అండగా ఉండాలన్నారు. ఉగ్రవాదం అంతం కావాలని ప్రపంచ దేశాలు భారత్కు మద్దతు ఇవ్వడం శుభ సూచకమన్నారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై.. జై జవాన్.. జై కిసాన్.. అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైరాగడె మనోజ్, సుగుణాకర్, ఖాండ్రె విశాల్, గంధం శ్రీనివాస్, రవికుమార్ జోషి, శంకర్రావ్, సురేషాచారి, సంతోష్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం మాజీ సర్పంచ్ ఎదురుచూపు

**సారంగాపూర్, మే 9 (ప్రభాత సమాచారం)**



సారంగాపూర్ మండలంలోని వంజర్ గ్రామ మాజీ సర్పంచ్ గోనె లస్మయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ప్రాణాపా యస్థితిలో ఉన్నాడు. తన ఆరోగ్యం కోసం ఇప్పటివరకు సుమారు రూ.28 లక్షల వరకు ఖర్చయ్యిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఇక మీదట ఖర్చు చేసి, తనని బ్రతికించేంత ఆర్థికస్తోమత తమకు లేదని ఎవరైనా మానవతా ధ్రుక్పతంతో ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## నిధి కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..

అందానికి అందం ఉండి ఆల్రెడీ ఆడియన్స్ మనసు గెలిచినా కూడా కెరీర్ విషయంలో నిధి అగర్వాల్ వెనుకబడి ఉంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న ఈ భామ అంతకుముందు మిస్టర్ మజ్ను, సవ్యసాచి చేసినా రాని పాపులారిటీ ఒక్క ఇస్మార్ట్ శంకర్ తో తెచ్చుకుంది. ఇక ఇస్మార్ట్ శంకర్ తర్వాత కూడా కెరీర్ ఒక రేంజ్ లో దూసుకెళ్తుందని అనుకోగా ఆశించిన స్థాయిలో వెళ్లలేదు. ముఖ్యంగా అమ్మడు తీసుకుంటున్న గ్యాప్ ఆడియన్స్ నుంచి ఆమెను దూరం చేస్తుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత 2022 లో అంటే 3 ఏళ్లు గ్యాప్ తీసుకుని గల్లా అశోక్ తో హీరో సినిమా చేసింది నిధి అగర్వాల్. ఆ గ్యాప్ లో తమిళ్ లో ఈశ్వరన్, భూమి సినిమాలు చేసింది. కోలీవుడ్ లో ఈశ్వరన్ హిట్ అందుకోగా అమ్మడి కోసం అక్కడ గుడి కూడా కట్టే రేంజ్ కి వెళ్లింది. అంతేకాదు నిధి కి అక్కడ అభిమాన సంఘాలు ఏర్పడి ఆమె పుట్టినరోజు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. తెలుగు విషయానికి వస్తే మళ్లీ 3 ఏళ్ల తర్వాత హరి హర వీరమల్లు, రాజా సాబ్ సినిమాలతో వస్తుంది నిధి అగర్వాల్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వీరమల్లు సినిమా గత 4 ఏళ్లుగా జరుగుతూనే ఉంది. ఐతే ఈమధ్యనే ఆ సినిమా మొదటి భాగానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశారట. జూన్ రెండో వారం రిలీజ్ ఉంటుందని టాక్. ఈ సినిమాలో నిధి హీరోయిన్ గా నటిస్తుంది. పవర్ స్టార్ సినిమాలో ఛాన్స్ అంటే అది మాములు విషయం కాదు. మరోపక్క రాజా సాబ్ లో కూడా నిధి సర్ ప్రైజ్ చేస్తుంది. ఆఫ్టర్ గ్యాప్ నిధి ఈ రెండు సినిమాలతో మళ్లీ తన ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేయాలని చూస్తుంది. నిధి ఫ్యాన్స్ కూడా అందుకే వెయిట్ చేస్తూ ఉన్నారు. రాబోతున్న రెండు సినిమాల్లో నిధి ఖాతాలో ఏ ఒక్కటి హిట్ పడినా టాలీవుడ్ లో అమ్మడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హంగామా నడుస్తుండగా నిధి కూడా అలాంటి ఒక ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నట్టు తెలుస్తుంది. స్టార్ మెటీరియల్ అయిన నిధి ఇలా సైలెంట్ అవ్వడం ఆమె ఫ్యాన్స్ కి నచ్చట్లేదు. అందుకే అమ్మడు కెరీర్ లో దూకుడు చూపిస్తే ఆమెకు సపోర్ట్ గా ఉండాలని చూస్తున్నారు.



## సక్సెస్ కోసం వెయిట్!

ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ కృతి శెట్టి. ఆ సినిమాలో బేబమ్మ గా అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. సినిమా రిలీజై సెన్సేషనల్ హిట్ కాగా కృతి ఎక్కడ కనిపించినా సరే బేబమ్మ అనే పిలిచారు. ఉప్పెన క్రేజ్ తో వరుస ఛాన్స్ లు రావడం వాటిలో హిట్లు ఫ్లాపులు పడటం జరిగింది. ఐతే అరడజను సినిమాలు చేశాక కృతి చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫెయిల్యూర్స్ ఎక్కువ ఉన్నాయి. అందుకే అమ్మడికి కెరీర్ విషయంలో టెన్షన్ పట్టుకుంది. తెలుగులో లాస్ట్ ఇయర్ చివరగా శర్వానంద్ తో మనమే సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అందుకే మరో ఛాన్స్ అందుకోలేదు. ఈ గ్యాప్ లో తమిళ్ లో రెండు సినిమాల ఆఫర్ అందుకుంది కృతి శెట్టి. జినీ, ఎల్.ఐ.కె సినిమాల్లో నటిస్తున్న కృతి ఆ ప్రాజెక్ట్ ల మీద చాలా హోప్స్ పెట్టుకుంది. తెలుగులో మరో ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న కృతి శెట్టి ఆ అవకాశం వచ్చే లోగా తెలుగు మీద ప్రేమ చూపించాలని ఫిక్స్ అయ్యింది. అందుకే తెలుగు లెర్నింగ్ నేర్చుకుంటుంది కృతి శెట్టి. ఈమధ్య హీరోయిన్స్ అంతా కూడా తమ డబ్బింగ్ తామే చెప్పకుంటున్నారు. తెలుగు భాష మీద పట్టు ఉంటే కచ్చితంగా అది ఇంకాస్త ఈజీ అవుతుంది. అందుకే కృతి శెట్టి కూడా తెలుగు భాష నేర్చుకుంటుందట. సొంత డబ్బింగ్ లో చిన్న చిన్న పొరపాట్లు కూడా చేయకుండా ఉండేందుకు ఇంకా చెప్పే డైలాగ్ యొక్క ఫీలింగ్ ని అర్థం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. అంతేకాదు అసలు తెలుగు వచ్చి నటిస్తే యాక్టింగ్ కి కూడా ఎంతో హెల్ప్ అవుతుంది. బేబమ్మ వేసిన ఈ స్టెప్ ఆమె కెరీర్ కి నిజంగానే ప్లస్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. కృతి శెట్టి కి మరో సూపర్ హిట్ పడితే కానీ ఆమె మళ్లీ తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ కనిపించట్లేదు. హిట్టు కాదు కనీసం ఒక సినిమా ఆఫర్ కూడా ఆమెకు రావట్లేదని టాక్. తెలుగులో అవకాశాలు రాకపోయినా వెయిట్ చేసినా మంచి ఆఫర్ కొట్టేయాలని ఫిక్స్ అయ్యింది అమ్మడు. మరి బేబమ్మ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయన్నది చూడాలి.



## ప్రేమ సరిపోలేదు

టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఇలియానా బాలీవుడ్ డ్రీమ్స్ తో ముంబైకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ ఆశించిన స్థాయికి చేరుకోవడంలో విఫలమైంది. దానికి కారణాలు ఏవైనా కానీ, గోవా బ్యూటీ ఇటీవల సినిమాలను తగ్గించుకుని, పూర్తిగా వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించింది. ఇలియానా ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండో గర్భధారణకు సంబంధించి అధికారికంగా ప్రకటించింది. త్వరలోనే రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని తెలిపింది. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు పిల్లల్ని ఎలా పెంచాలి? అనే అంశంపై ఇలియానా మాట్లాడింది. సోషల్ మీడియాలో ఒక అభిమాని ఇలియానాను ఇలా ప్రశ్నించారు. పిల్లలు దయలేని క్రూరుల్లా దుష్టుల్లా స్వార్థపూరితంగా పెరగకూడదంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా.. పిల్లల్ని ప్రేమ ``సంపాదించుకోవాలి`` అనే విధంగా పెంచను! అని సమాధానమిచ్చింది. నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది! అని కూడా ఇలియానా వ్యాఖ్యానించింది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చేది కాదు! గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది! అని ఇలియానా వివరించింది. నా పిల్లలు నా ప్రేమను ``సంపాదించుకోవాలి`` అని ఎప్పుడూ భావించకూడదని కోరుకుంటున్నాను. అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి. `ప్రేమ సరిపోలేదు` అనే భావన అస్సలు వారికి రాకూడదు. నేను సంతోషంగా, ఆరోగ్యంగా జీవించే దయగల పిల్లలను పెంచాలనుకుంటున్నాను. అందరు తల్లిదండ్రులు అలానే భావిస్తారని నేను అనుకుంటున్నాను. పిల్లలు ఎంతగా ప్రేమించబడుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను.. అని ఇలియానా అంది. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్ ని తాను ఇష్టపడతానని ఇలియానా చెప్పకనే చెప్పింది. అయితే ప్రేమను ``సంపాదించుకోవాలి`` అనేది చెత్త అనుభవం అని ఇలియానా వ్యాఖ్యానించడానికి కారణాలను అభిమానులు ఊహిస్తున్నారు. ఇలియానా స్పందన చూశాక.. ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ ప్రేమ పేరుతో మోసం చేసిన విషయాన్ని ఇలియానా ఇంకా మర్చిపోలేదని కొందరు అభిమానులు గుర్తు చేస్తున్నారు.ఇలియానా 2021లో విదేశీ ప్రియుడు మైఖేల్ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. కానీ ఈ జంట ప్రేమాయణాన్ని చాలా కాలం రహస్యంగా దాచి ఉంచింది. వీరికి కోవా ఫోనిక్స్ డోలన్ అనే కుమారుడు ఉన్నాడు. ఇటీవల రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని ప్రకటించిన ఇలియానా పూర్తిగా వ్యక్తిగత జీవితంపైనే దృష్టి సారించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇలియానా చివరిసారిగా శిర్షా గుహ ఠాకుర్ దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ `దో ఔర్ దో ప్యార్` లో కనిపించింది. ఈ చిత్రంలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ తదితరులు నటించారు.

## మద్యం మత్తులో కిందపడి యువకుడికీ తీవ్ర గాయాలు

**బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఓ యువకుడు మద్యం మత్తులో కిందపడి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న వైన్ షాప్ లో మహారాష్ట్రకు చెందిన మోహన్ దుర్గే అనే వ్యక్తి అతిగా మద్యం సేవించాడు. అతిగా మద్యం సేవించి రోడ్డుపై కింద పడడంతో తలకు బలంగా గాయమైంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ దేవయ్య ఘటనా స్థలికి చేరుకొని గాయపడిన సదరు వ్యక్తిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయనను మంచిర్యాలకు తరలించారు. మోహన్ దుర్గే కూలి పని కోసం బెల్లంపల్లికి వచ్చాడని తెలుస్తుంది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్‌డ్యాంలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి

**సారంగాపూర్, మే 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని మహిళ చాట్ల లక్ష్మి శుక్రవారం చెక్‌డ్యాంలో పడి మృతి చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంజర్ గ్రామానికి చెందిన లక్ష్మి చిన్నప్పటి నుంచే మతిస్థిమితం లేక గ్రామంలో తిరుగుతుండేది. ఆమెకు కుటుంబ సభ్యులు, బంధువులెవరూ లేరు. గ్రామస్తులు అందించే భోజనం తింటూ ఉండేది. మూడు రోజులుగా ఆమె కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు గాలింపు చేపట్టారు. గ్రామ సమీపంలోని చెక్ఇడ్యామ్ వద్ద ఆమె మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై శ్రీకాంత్ ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో జారిపడి రైతు మృతి

**నర్సాపూర్ (జి), మే 9 (ప్రభాత సమాచారం)**
ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి రైతు మృతి చెందాడు. ఏఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తురాటి గ్రామానికి చెందిన రైతు ముక్కెర గంగాధర్ అలియాస్ గంగారెడ్డి (41) తన కొడుకు రిన్నుతో కలిసి ఎద్దులను కడగడానికి శుక్రవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని ఊర చెరువుకు వెళ్లాడు. చెరువులోకి దిగిన గంగాధర్ ప్రమాదవశాత్తు అందులో జారిపడి ఈతరాక నీటమునిగి మరణించాడు. గజ ఈతగాళ్ల సాయంతో చెరువులో వెతకగా అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. చెరువులో అక్రమంగా జేసీబీలతో పెద్దపెద్ద గుంతలు తీయడంతోనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు రాడ్ కట్టర్ తగిలి ఒకరి మృతి

**జైనథ్, మే 9 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన కోకన్ చంద్రకాంత్ (40) రాడ్ కట్టర్ తగిలి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ ఇంటి వద్ద చంద్రకాంత్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు రాడ్ కట్టర్ ఎడమ చేయి వైపు పడింది. దీంతో అతడి చేతికి గాయమై తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు 108లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించిచంద్రకాంత్ మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# తల్లడిల్లిన తల్లి హృదయం

**అనారోగ్యంతో బాలుడి మృతి**
**సొంత ఇల్లు లేక రోడ్డుపైనే మృతదేహంతో పడిగాపులు**
**కంటనీరు పెట్టించిన ఘటన**



**లక్ష్మణచాంద, మే 9 (ప్రభాత సమాచారం)**
జ్వరంతో మృతి చెందిన కొడుకు అంత్యక్రియలు నిర్వహించలేని దుస్థితిలో ఓ తల్లి పడిన వేదన వర్ణనాతీతం. వివరాలు.. నిజామాబాద్‌కు చెందిన చింతకింది లక్ష్మణ్-సుప్రియ దంపతులు మూడేళ్ల కిందట బతుకుదెరువు కోసం లక్ష్మణచాందకు వచ్చారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుడున్నారు. గతేడాది ఇద్దరి మధ్య గొడవ జరగగా లక్ష్మణ్ భార్య, పిల్లలను వదిలి నిజామాబాద్‌కు వెళ్లాడు. దీంతో సుప్రియ పిల్లలతో కలిసి లక్ష్మణచాందలోనే ఉంటోంది. కూలీకి వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. నాలుగు రోజుల క్రితం కుమారుడు లక్ష్మీకాంత్ (12)కు జ్వరంరాగా అతడిని మొదట నిర్మల్ ఆస్పత్రిలో చూపించింది. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. సుప్రియ పుట్టెడు దుఃఖంతో శుక్రవారం ఉదయం కొడుకు మృతదేహంతో లక్ష్మణచాందకు వచ్చింది. సుప్రియ ఉంటున్నది అద్దె ఇల్లు కావడంతో రోడ్డుపైనే మృతదేహాన్ని ఉంచి కన్నీరుమున్నీరుగా విలపించింది. తనకు ఎవరూ లేక దిక్కుతోచని పరిస్థితిలో దుఃఖించింది. గ్రామస్తులే మరో ఇంటి ఎదుట టెంట్ వేసి మృతదేహాన్ని అక్కడికి తరలించారు. చేతిలో చిల్లిగవ్వ లేని సుప్రియ కుమారుడి అంత్యక్రియలు కూడా చేయలేని పరిస్థితిలో ఉండగా గ్రామస్తులు కొంతమొత్తాన్ని సేకరించి సుప్రియకు అందించారు. చివరకు పోలీసులు అక్కడికి చేరుకుని సుప్రియ భర్త లక్ష్మణు సమాచారం ఇచ్చారు. లక్ష్మణ్ బంధువులతో లక్ష్మణచాందకు వచ్చి కుమారుడి మృతదేహాన్ని తీసుకుని నిజామాబాద్‌కు తీసుకువెళ్లాడు.

## ఫేక్ ఐడి క్రియేట్ చేసి మహిళను వేధించిన వ్యక్తిపై కేసు

**బోథ్, మే 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ షీటీం బృందాలు మహిళలకు యువతులకు రక్షణగా ఉంటూ వేధింపులకు గురి చేసిన వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నట్లు బోథ్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకా రం బోథ్‌కు సంబంధించిన యువతి ని నిర్మల్ కి చెందిన సాయి అనే యువకుడు స్నాప్ చాట్ నందు వేధింపులకు గురి చేసిన ఫిర్యాదుతో ఆదిలాబాద్ షీటీం బృందం నిందితున్ని రప్పించి బోథ్‌లో ఈ పెట్టి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి వేధింపులకు గురైన, సోషల్ మీడియాలో పని ప్రదేశాలలో కళాశాల లందు, పాఠశాల లందు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే ఆదిలాబాద్ షీటీం బృందం ని సంప్రదించాలని తెలిపారు. ఆదిలాబాద్ షీ టీం బృందం నంబర్ 8712659953. ఆదిలాబాద్ షీ టీమ్ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మహిళలకు సరైన సమయంలో స్పందిస్తూ త్వరితగతిన న్యాయం చేకూ రుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీంసభ్యులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

**ముథోల్, మే 9 (ప్రభాత సమాచారం)**



మండలంలోని దాగాం గ్రామానికి చెందిన గాడేకర్ గులాల్‌రావు (40) మద్యానికి బానిపై ఆత్మహత్య చేసుకున్నాడు. ట్రైయినీ ఎస్సై నవనీత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గులాల్‌రావు కొన్నేళ్లుగా మద్యానికి బానిసై ఏ పనీ చేయకుండా ఇంటివద్దే ఉంటున్నాడు. మద్యం అలవాటు మానుకోవాలని పలుసార్లు కుటుంబ సభ్యులు చెప్పినా పట్టించుకోలేదు. గురువారం రాత్రి మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా ట్రెయినీ ఎస్సై నవనీత్ రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య శాంతాబాయి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# అమ్మిన భూమిపై వారసుల దౌర్జన్యం



**మందమర్రి, మే 9 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలోని తుర్కపల్లి గ్రామంలో 30 సంవత్సరాల క్రితం ఇంటి స్థలాన్ని కొనుక్కొని, ఇల్లు కట్టుకొని ఉంటున్న కుటుంబంపై, గతంలో ఆ భూమిని అమ్మిన వ్యక్తి వారసులు దౌర్జన్యం చేస్తూ, ప్రస్తుతం ఉన్నటువంటి భూమి విలువకు అదనంగా డబ్బులు చెల్లించాలని బెదిరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు మేడి శ్రీమతి, ఆమె భర్త స్వామి, కుమారుడు శ్రావణ్ లు తెలిపారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల క్రితం మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన అగ్గు బాలయ్య తన వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి, ప్లాట్లుగా చేసి అమ్మకాలు నిర్వహించగా, అందులో స్థలాన్ని(ప్లాట్) కొనుగోలు చేసి, ఇల్లు నిర్మించుకొని ఉంటున్నామని, ఆ ఇంటికి గ్రామపంచాయతీ నుండి ఇంటి నెంబర్ సైతం కేటాయించడం జరిగిందన్నారు. ఇల్లు శిథిలావస్థలో చేయడంతో నూతనంగా ఇంటిని నిర్మించుకుందామని అనుకుంటుండగా అగ్గు బాలయ్య కుమారుడు అగ్గు మల్లయ్య, అతని భార్య లక్ష్మి, కుమార్తె సంధ్య కుటుంబ సభ్యులందరూ కలిసి తమ కుటుంబం సభ్యులపై దాడి చేశారని ఆరోపించారు. ఇది తమ పట్టా భూమి అని, మీ పేరుపై పట్టాలేదని, ప్రస్తుతం భూమికి ఉన్న విలువకు తగ్గట్టుగా మరింత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి, వ్యవసాయేతర భూమిగా రికార్డులోకి మార్చకపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని వాపోయారు. ఈ విషయమే అగ్గు మల్లయ్య అతని కుటుంబ సభ్యులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి, మల్లయ్య కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## జీవితంపై విరక్తితో వృద్ధురాలి బలవన్మరణం

**ఆదిలాబాద్, మే 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కచికంటి గ్రామానికి చెందిన కాసరపు భూలక్ష్మి (65) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం.. భూలక్ష్మి ఎనిమిది నెలల క్రితం పశువుల దాడిలో తీవ్రంగా గాయపడ్డది. కుటుంబ సభ్యులు ఆమెకు చికిత్స చేయించినా ఆమె మంచానికే పరిమితమైంది. జీవితంపై విరక్తి చెంది శుక్రవారం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. మృతురాలి కుమారుడు నర్సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వడదెబ్బతో వృద్ధుడి మృతి

**కోటపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలంలోని సుపాక గ్రామానికి చెందిన మల్లయ్య (60) ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో వడ దెబ్బతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు, రేషన్ కార్డులో తన పేరు లేదని కొన్ని రోజులుగా కార్యాలయానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. వెండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మల్లయ్య మృతి చెందడు. పోస్ట్‌మార్టం నిమిత్తం చెన్నూర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కోటపల్లి పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**కన్నెపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు గురువారం జజ్జరవెల్లి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసా రంగా ఇసుక తరలిస్తున్న కొత్రంగి రాజకుమార్, ధూవే క్రిష్ణ, వడుగూరి రాజన్న, వడుగూరి పోశన్నల ట్రాక్టర్లను పట్టుకొని వారిపైకేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి కన్నెపల్లి పోలీస్ స్టేషన్లకు తరలించారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## అడవిపంది దాడిలో ఒకరి మృతి

**ఇంద్రవెల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**
అడవిపంది దాడిలో ఒకరు మృతి చెందారు. ఎస్సై సాయన్న, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. దొడందా పంచాయతీ పరిధి చిలటిగూడ గ్రామానికి చెందిన మడావి బొజ్జు (58) ఆదే గ్రామానికి చెందిన పుసం నాందేవ్, మడావి మంతులు శుక్రవారం మేకలను మేత కోసం అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారు. మేకలు మేస్తుండగా చెట్టు కింద కూర్చుని ఉన్న బొజ్జుపై అకస్మాత్తుగా అడవిపంది దాడి చేసింది. కడుపు, ఛాతి భాగంలో తీవ్రంగా గాయపరచగా బొజ్జు అక్కడికక్కడే మృతి చెందాడు. పుసం నాందేవ్, మడావి మంతులు చెట్టు ఎక్కి ప్రాణాలు దక్కించుకు న్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 8 మంది పేకాటరాయుళ్లపై కేసు

**వాంకిడి, మే 9 (ప్రభాత సమాచారం)**
పేకాట స్థావరంపై దాడి చేసి 8 మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. బంబర శివారులో శుక్రవారం సాయంత్రం. పేకాట ఆడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి 8 మంది పేకాటరాయుళ్లను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.7200 నగదు, 6సెల్ ఫోన్‌లు. 2 బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ముథోల్, మే 9 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండల కేంద్రానికి చెందిన రాజు(25) రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. రాజు ఓలా గ్రామం నుండి కుంటాలకు బైక్‌పై వస్తుండగా బైక్ అదుపుతప్పి స్తంభానికి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

# పార్టీ పటిష్టతకు ప్లాన్

- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు ■ పార్టీ పదవుల పందేరానికి రంగం సిద్ధం
- ముగిసిన జిల్లా స్థాయి సమావేశాలు ■ కొనసాగుతున్న నియోజకవర్గ స్థాయి సమావేశాలు
- జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల నిర్మాణంపై పార్టీ అధిష్టానం ఫోకస్
- క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణానికి చర్యలు ■ పాత కాపులకే పదవులంటూ సంకేతం
- ఆశల పల్లకిలో సీనియర్ నాయకులు ■ స్థానిక ఎన్నికలకు సన్నద్ధత..

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా తీసుకుంటుంది. సంస్థాగతంగా బలపడితే మరో పది సంవత్సరాల పాటు పార్టీకి తిరుగు ఉండదన్న లక్ష్యంతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా ఆశించిన లక్ష్యాలను చేరుకోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే జిల్లా, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఈ నెల20 తేదీ లోగా మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేలా కసరత్తు చేస్తున్నారు. మండల అధ్యక్ష పదవికి ఐదుగురు, బ్లాక్, డీసీసీ అధ్యక్ష పదవులకు ముగ్గురు చొప్పున పేర్లను పరిగణలోకి తీసుకొని అందులో పార్టీకోసం కష్టపడే వారిని అందరి సమక్షంలోనే ఎంపిక చేయాలని నిర్ణయించారు.

**పరిశీలకులకే ప్రాధాన్యం..**

క్షేత్ర స్థాయి కమిటీల ఏర్పాటులో పరిశీలకులే ప్రముఖ పాత్ర పోషించనున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఏఐసీసీ సభ్యులు, పీసీసీ సభ్యులు, ఇతర పార్టీ డెలిగేట్స్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల విస్తృతాభిప్రాయాలను పరిశీలకులు సేకరించి జాబితాను పీసీసీకి నివేదించనున్నారు. సామాజిక సమీకరణాలు, నాయకుల సమర్థత, సీనియార్టీ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలంటే అన్ని స్థాయిల్లో పార్టీ నిర్మాణం జరగాలని, పార్టీకి గ్రామ కమిటీలు, డివిజన్లు, బూత్ లెవల్ కమిటీలే పునాదులని భావిస్తున్నారు.

**మైలేజీ కోసం తాపత్రయం..**

ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దేశ చరిత్రలో నిలిచిపోయేలా కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సన్నబియ్యం పంపిణీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పటికీ ఆశించిన మేర మైలేజీ రాలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటితోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500లకే వంటగ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ సేవలు రూ.10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నప్పటికీ ప్రజలనుంచి ఆశించిన మేరకు స్పందన రావడం లేదన్న వాదన వినిపిస్తోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం లేకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు.

**మూడేళ్ల క్రితం కమిటీలే..**

మూడేళ్ల క్రితం నియమించిన డీసీసీ అధ్యక్షులు, మండల, గ్రామ కమిటీలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వాటి స్థానంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీకి జవసత్వాలు నింపాలని చూస్తున్నారు. 2017కు ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం కల్పించనున్నారు. ప్రభుత్వ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల నుంచి తప్పించనున్నారు. అదే విధంగా జోడు పదవులకు కూడా స్వస్తి పలుకనున్నారు. ఈ నెల 20వరకు అన్నిస్థాయిల్లో సమావేశాలు నిర్వహించి ఈ పదవులకు నాయకులు ఎంపిక పూర్తి చేయాలని నిర్ణయించారు.

**విశేష స్పందన..**

పార్టీ పదవులను వ్యయ భారంగా భావించే నైజం కాంగ్రెస్ పార్టీలో కనబడేది. అయితే పార్టీ ఫస్ట్ అనే నినాదాన్ని అధినాయకత్వం వినిపిస్తుండటం, పార్టీ డీసీసీ అధ్యక్షులకు స్పష్టమైన గైడెన్స్‌తో పాటు అధికారాలు కల్పిస్తుండటంతో డీసీసీ, ఇతర కమిటీల అధ్యక్ష పదవులకు నేతలు ఆసక్తి కనబరుస్తున్నారు. పార్టీ అధికారంలో ఉండడం, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నటంతో పార్టీ పదవులను దక్కించుకొనేందుకు నేతల మధ్య పోటీ నెలకొననుంది.

## రంగంలోకి మీనాక్షి నటరాజన్..

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ మార్క్ కనిపించేలా వ్యవహరిస్తున్నారు. పార్టీ సీనియర్ నాయకులు సైతం నేరుగా ఆమెకు ఫోన్ చేయడం ద్వారా పార్టీని నాయకులు, కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికే తీసుకువెళుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడాల్సిన అవసరం ఉందంటూ వెల్లడిస్తున్నారు. పదేళ్లపాటు తామే అధికారంలో ఉంటామంటూ పదే పదే చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్టుగా అందరూ సమన్వయంతో పనిచేయాలంటున్నారు.



## పులుల ట్రాకింగ్ కోసం అమర్చిన
# సీసీ కెమెరాలకు చిక్కిన వేటగాళ్లు
### పోలీసులకు దొరికిపోతామని భయంతో సీసీ కెమెరాలు దొంగిలించిన వైనం

**వేమనపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**

వన్యప్రాణులను వేటాడేందుకు అడవికి వెళ్లిన వేటగాళ్లు పులుల ట్రాకింగ్ కోసం అమర్చిన సీసీ కెమెరాలకు చిక్కారు. ఇది గమనించిన వారు అధికారులకు దొరికిపోకూడదని ఏకంగా సీసీ కెమెరాలనే చోరీ చేశారు. చివరికి పోలీసులకు దొరికిపోయారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నీల్వాయి అటవీ రేంజ్ పరిధిలో ఇటీవల అడపాదడప పులి సంచారం ఉంది. వివిధ రకాల వన్యప్రాణులున్నాయి. వీటి ట్రాకింగ్‌కు పలు ప్రాంతాల్లో నీల్వాయి అటవీ రేంజ్ సిబ్బంది మార్చిలో నాలుగు సీసీ కెమెరాలు అమర్చారు. మార్చి 25న అవి చోరీకి గురి కాగా నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బొమ్మెన గ్రామానికి చెందిన కోల తిరుపతిని విచారించగా అదే గ్రామానికి చెందిన మానేపల్లి సమ్మయ్య, భట్టు కిష్టయ్య, మడె భీమయ్య అడవుల్లో బ్యాటరీ లైట్ సాయంతో వన్యప్రాణులను వేటాడుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగా మార్చి 20న నలుగురు బ్యాటరీ లైట్ సాయంతో బద్దంపల్లి అటవీ ప్రాంతంలోకి వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లారు. ఈ క్రమంలో పులి ట్రాకింగ్ కోసం అమర్చిన సీసీ కెమెరాల ఫ్లాష్ లైట్‌లో పడ్డారు. దీంతో భయపడి అధికారులకు దొరికిపోతామనే భయంతో రెండు సీసీ కెమెరాలను తీసుకెళ్లారు. వాటిని కోల తిరుపతి ఇంట్లో దాచారు. ఆతర్వాత మైలారం అడవుల్లోకి మరోసారి వేట కోసం వెళ్లగా అదే రీతిలో సీసీ కెమెరాల ఫ్లాష్‌కు చిక్కారు. దీంతో అక్కడి రెండు సీసీ కెమెరాలు తొలగించి ధ్వంసం చేశారు. ఈ విషయమై అటవీ అధికారులు నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై శ్యాంపటేల్ దర్యాప్తు చేపట్టారు. నిందితుల నుంచి బ్యాటరీ లైట్, నాలుగు సీసీ కెమెరాలు స్వాధీనం చేసుకున్నారు. చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై శ్యాంపటేల్, సిబ్బంది ఉన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు

**నిర్మల్, మే 9 (ప్రభాత సమాచారం)**

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్- 2025కు జిల్లాలో ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సమన్వయకర్త, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రమేశ్ తెలిపారు. ఈనెల 13న జిల్లా కేంద్రంలోని 8 పరీక్ష కేంద్రాల్లో 2,422 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సోఫీ నగర్ గురుకుల కళాశాల, వశిష్ఠ డిగ్రీ కాలేజ్, వశిష్ఠ జూనియర్ కాలేజ్, దీక్ష డిగ్రీ కాలేజీలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తో సకాలంలో హాజరు కావాలని సూచించారు. ఉదయం 11 నుంచి 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

# పశువుల రోడ్లపైకి రాకుండా యజమానులు చూడాలి

**మందమర్రి, మే 9 (ప్రభాత సమాచారం)**

పశువుల యజమానులు తమ పశువులు (ఆవులు, గేదెలు) పట్టణంలో యధేచ్ఛగా వదిలివేయకుండా, ఇంట్లోనే కట్టివేయాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పశువులను రోడ్లపై వదిలి వేయడం వలన, అవి విచ్చలవిడిగా పట్టణ పురవీధులలో ప్రధాన రహదారులలో సంచరించడంతో పాదచారులు, వాహన దారులకు ప్రమాదాలు జరిగి, గాయాల పాలు అవడం, ప్రాణాపాయం జరుగుతుందని తెలిపారు. పశువుల యజమానులు 3 రోజుల లోపు తమ తమ పశువులను తీసుకుపోవాలని, లేని పక్షంలో వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందన్నారు. పశువులను రోడ్లమీదకు విడిచి పెడితే మున్సిపాలిటీ తీసుకునే చర్యలకు పశువుల యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# వేద పాఠశాలలో బీజాక్షరం నిలిపివేస్తున్నాం



- పూర్తి భద్రత ప్రమాణాలతో పాటు వచ్చే విద్యాసంవత్సరంలో విద్యాలయాన్ని పునఃప్రారంభిస్తాం
- వేదభారతి పీఠం అధిపతి విద్యా నందగిరి హారతిని గ్రామస్తుల సహకారంతో ప్రారంభించినట్లు వేదగిరి

**ముథోల్, మే 9 (ప్రభాత సమాచారం)**

శ్రీవేద భారతి విద్యాపీఠానికి అనుబంధంగా నిర్వహిస్తున్న బాసర శ్రీవేదభారతి వేదవిద్యాలయం నిర్వహణకు వివిధకుల సంఘాలతో కమిటీ ఏర్పాటు కాగా, అందులోని సభ్యులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బాసరలో వేద విద్యాలయాన్ని నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. పూర్తి భద్రత ప్రమాణాలతో పాటు వచ్చే విద్యాసంవత్సరంలో నూతన ప్రవేశాలతో వేదవిద్యాలయాన్ని పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇటీవల విద్యార్థులు లోహిత్, మణికంఠ ప్రమాదాల్లో మృతి చెందగా బాసర పోలీసులు చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ హిందూ సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా యత్నిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనలపై కొన్ని మాధ్యమాలు అసత్య వార్తలు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. వేద పాఠశాల ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశంలోనే ఎనిమిదేళ్లుగా వైభవంగా కొనసాగించిన దక్షిణ గోదావరి హారతి ఇక నుంచి బాసర శ్రీవేద భారతి పీఠం, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడానికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీవేద విద్యాలయ సంచలన సమితి బాసర అధ్యక్షుడు శ్యామసుందర్ మంథని, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్, సహ కార్యదర్శి జాదవ్ రాజేశ్బాబు, సంజీవరావు, లక్ష్మణ్ రావు, సతీష్ రావు, రమేశ్, తుమ్ దత్తు, బిదూర్ రమేశ్, పురోస్తు గోపాలకృష్ణ తదితరులున్నారు.

# దేశం కోసం దేనికైనా సిద్ధమే..!

**మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)**



దేశం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధేమనని మంచిర్యాలకు చెందిన ఆర్మీ హవల్దార్ కొప్పుల అశోక్ అన్నారు. గత నెల మార్చి 28న సెలవులపై ఇంటికి వచ్చిన ఆయన పహల్గాం ఘటన, పాకిసాన్-ఇండియా మధ్య యుద్ధంతో సెలవుల్లో ఉన్న ఆర్మీ అధికారులు వెంటనే విధుల్లో చేరాలని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదేశించడంతో అశోక్ విధుల్లో చేరేందుకు శుక్రవారం వెళ్లారు. ఇండియా-పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభమైన సందర్భంగా ఎమర్జెన్సీ కాల్ రావడంతో వెళ్లాల్సి వచ్చిందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రాజస్థాన్ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆర్మీ ఉద్యోగం అంటే మొదట్లో ఒక ఫ్యాషన్‌గా ఉండేదని, ఉద్యోగంలో చేరిన తర్వాత ఆర్మీ ఉద్యోగం అంటే ఫ్యాషన్ కాదు... ఆర్మీ అంటే దేశభక్తి, దేశ సేవ చేసే భాగ్యం దక్కిందనే గౌరవంగా ఉందన్నారు. విధుల్లో ఉన్నప్పుడు కుటుంబం గుర్తుకు రాదని, అనునిత్యం దేశ రక్షణ కోసం పాటు పడుతామన్నారు. కుటుంబం అంటేనే నా దేశం. నా దేశాన్ని కాపాడుకుంటే నా కుటుంబాన్ని కాపాడుకున్నంత ఆనందంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రాజస్థానన్‌లో విధులు నిర్వర్తిస్తున్నానని, ఈసారి కుటుంబాన్ని తీసుకెళ్దామని అనుకున్న కానీ యుద్ధ వాతావరణం కారణంగా తీసుకెళ్లడం లేదన్నారు. రాజస్థాన్ వెళ్లి ఆర్మీ ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసిన తర్వాత ఎక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్లేందుకు సిద్ధమే. ఒకవేళ యుద్ధంలో పాల్గొనే అవకాశం వస్తే పాక్ ఉగ్రవాదులను హతమార్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తా అని అన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి భూభారతి

**ముథోల్, మే 9 (ప్రభాత సమాచారం)**

భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించిందని భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెంచికల్పాడ్, దౌనెల్లి, అందాకూర్‌లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మాట్లాడారు. గ్రామాల్లోని రైతుల సమస్యలు ఉంటే పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో 72 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కమల్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు కమల్ సింగ్, ఎజాజ్ అహ్మద్ ఖాన్, ప్రవీణ్ కుమార్, లింగమూర్తి, శ్రీకాంత్, డీటీ నరేశ్ గౌడ్, ఆర్ఎస్ఐలు అడెల్లు, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, మే 9 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చింతగూడ, కల్లూరుగూడా గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలోని ప్రజల సౌకర్యార్థం రోడ్లను వేస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధే ప్రజాప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# ఇందిరా ఫెల్లోషిప్ బూత్ క్యాంప్‌ను ప్రారంభించిన వెన్నెల గద్దర్






**కెరమెరి, మే 9 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం జిల్లా కెరమెరి మండలం ఝురి గ్రామంలో శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ సభ్యులకు ఒక్కరోజు జిల్లా స్థాయి బూత్ క్యాంప్ వర్క్ షాప్ ను తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్, లోక్ సభ శక్తి అభియాన్ కోఆర్డినేటర్ ఆత్రం సుగుణక్కతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నెల గద్దర్ మాట్లాడుతూ టెంపవరి ఉమెన్ అంటేనే మనం ధైర్యంగా గుండెల్లో ఉన్నది,గట్టిగా చెప్పడం, నిజంగా చెప్పడం అని అన్నారు. స్త్రీ అంటేనే నిప్పుకు, నిజాయితీకి, నియమ నిబంధనలకు మారుపేరు. స్త్రీ లేకపోతే సమాజమే లేదు, ఈ సమాజ నిర్మాణంలో భాగంగా స్త్రీ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఒక స్త్రీ ఎప్పుడు మసీదు యొక్క మౌలానా కాలేదు, స్త్రీ ఎప్పుడూ ఆలయ పూజారి కాలేదు, స్త్రీ ఎప్పుడూ చర్చికి ఫాదర్ కాలేదు. కానీ ఒక మహిళ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఎంపీ, మంత్రి కావచ్చు.. ఎందుకంటే మతం ఇవ్వలేనిది రాజ్యాంగం మాత్రమే ఇచ్చింది. మహిళలందరం మన హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ శక్తి అభియాన్‌లో భాగంగా ఉమెన్ ఎంపవరింగ్ ట్రాన్స్ ఫార్మింగ్ పాలిటిక్స్ అనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ అనే ఒక సంస్థని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంస్థ లక్ష్యం.. గ్రామీణ, పట్టణ, నగరాల్లో ఉన్న అన్ని వర్గాల మహిళలను ఎంపిక చేసుకుని వారికి ఇందిరా ఫెలోషిప్ పేరుమీద ఆర్థిక సహకారం అందించడం, రాజకీయాల్లో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఈ బూత్ క్యాంప్ సమావేశాల్లో వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న నిపుణులతో మహిళలకు అవగాహన తరగతులు నిర్వహించి వారి అనుభవాలు చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మండల అధ్యక్షుడు ఆత్రం కుసుమ్ రావు,ఇందిరా ఫెల్లోషిప్ నేషనల్ అడ్వైజర్ సౌజన్య, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్, ఆల్ ఇండియా కోఆర్డినేటర్ లక్ష్మి, కొమరం భీం జిల్లా కోఆర్డినేటర్ ఇందిరా, నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ వేణి, జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ సోయం పద్మ, ఇందిరా ఫెలోషిప్ సభ్యులు కనక ప్రతిభ, మాడవి శోభా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# కార్మికులకు మెరుగైన వైద్యసేవలు

**సింగరేణి ఏరియా ఆస్పత్రి డిప్యూటీ సీఎంవో డాక్టర్ మధుకుమార్**

**బెల్లంపల్లి, మే 9 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులు, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తున్నట్లు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రి డిప్యూటీ సీఎంవో డాక్టర్ ఎం. మధుకుమార్ తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆస్పత్రికి కావాల్సిన వివిధ పరికరాలు తెప్పించనున్నట్లు పేర్కొన్నారు. సీఎంవోగా కిరణ్ రాజ్కుమార్ బాధ్యతలు స్వీకరించాక బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రికి వారంలో రెండురోజులపాటు ఇతర ప్రాంతాల నుంచి ఆరుగురు స్పెషలిస్టులు వచ్చి రోగులకు చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. వీరి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏరియా ఆస్పత్రికి కొత్తగా మరో నలుగురు వైద్యులను నియమించినట్లు తెలిపారు. గతం కన్నా ఏరియా ఆస్పత్రికి వచ్చే ఔట్‌పేషంట్లు, ఇన్‌పేషంట్ల సంఖ్య పెరిగిందని వివరించారు. మెరుగైన వైద్యం కోసం కంపెనీ గుర్తించిన ఆస్పత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఆస్పత్రికి సరిపడా సిబ్బందిని నియమించనున్నట్లు యాజమాన్యం తెలిపిందని పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ సలహా కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్

**మంచిర్యాల, మే 9 (ప్రభాత సమాచారం)**



కేంద్ర ప్రభుత్వ, యువజన, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కాకతీయ యూని వర్సిటీ సలహా కమిటీ సభ్యుడిగా మంచిర్యాలకు చెందిన ఆర్.శ్రీనివాస్‌ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. యూనివర్సిటీ స్థాయిలో నలుగురు ప్రిన్సిపాల్లను సభ్యులుగా నియమిస్తుండగా, ఇద్దరు ప్రభుత్వ, ఇద్దరు ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్లకు అవకాశం కల్పిస్తారు. ప్రైవేట్ కళాశాలల నుంచి శ్రీనివాస్‌ను నియమించారు. శ్రీనివాస్‌ను జాతీయ సేవా పథకం జిల్లా కన్వీనర్ చంద్రమోహన్ గౌడ్ అభినందించారు.

## థర్మల్ పవర్ ప్లాంటు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి




**జైపూర్, మే 9 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పోలీసులు, సింగరేణి యాజమాన్యం సూచనల మేరకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్లాంటు జీఎం శ్రీనివాసులు తెలిపారు. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు అడ్మిన్ భవన కార్యాలయంలో శుక్రవారం సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి తప్పనిసరిగా ఐడీ కార్డు వెంట ఉంచుకోవాలని, అత్యవసరమైతే త ప్పించి నుంచి బయట ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు. పరిసరాలు, ప్లాంటు ఆవరణలో అనుమానితులు కనిపిస్తే వెంటనే సెక్యూరిటీ సి బ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వస్తువులు, పార్సిళ్లు వస్తే తీసుకోరాదని కోరారు. సీఐ ఎస్ఎఫ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 83329 74224కు స మాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టీపీపీ వోఅండ్ఎం చీఫ్ జెన్సింగ్, ఏజీఎంలు మదన్మోహన్, సీఐఎస్ఎఫ్ క మాండెంట్ చంచల్ సర్కార్, పీఎంపీఎల్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎంలు రమేశ్చంద్ర, అజాజుల్లాఖాన్, డీజీఎం పర్సనల్ అజ్మీరాతుకారాం, ఎండీసీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## జొన్నలు తరలిస్తున్న వాహనాల పట్టివేత

**తాంసి, మే 9 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర నుంచి అక్రమంగా జొన్నలను వాహనాల్లో తరలించి శుక్రవారం తాంసి మార్కెట్ యార్డులో విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపారు. కొద్దిరోజులుగా తెలంగాణ మార్కెట్‌లో జొన్నలకు అధిక ధర లభిస్తుండగా మహారాష్ట్రకు చెందిన దళారులు తెలంగాణ రైతుల పట్టా పాస్‌పుస్తకాల పేరిట జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డుల్లో జొన్నలు విక్రయిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారం మేరకు సీఐ శుక్రవారం భీంపూర్ ఎస్సైతో కలిసి భీంపూర్ మండలం నిపాని వద్ద తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర నుంచి జొన్నలతో వస్తున్న ట్రాక్టర్, రెండు బొలెరో వాహనాలను పట్టుకున్నారు. మహారాష్ట్రలోని ఘంటాజీ, జరూర్ నుంచి అక్రమంగా జొన్నలు తరలిస్తున్నట్లు గుర్తించారు. మూడు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈవో సాయిప్రసాద్ సమక్షంలో సీజ్‌చేసి మహారాష్ట్రకు చెందిన సుశాంత్, దినేశ్, సునీల్, భారత్, గోకుల్ తో పాటు జొన్నల విక్రయానికి పట్టాపాస్ పుస్తకాలు ఇచ్చి సహకరిస్తున్న భీంపూర్ రైతులు నారాయణ, రాథోడ్ అరవింద్, వామన్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్సై పీర్సింగ్, సిబ్బంది దినేశ్ ఉన్నారు.

